## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 197 | సోమవారం, ఫిబ్రవరి 17, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## ఒక తప్పు చేయాలంటే.. 3 చేద్దామంటున్నారు: సీఎం రేవంత్

### అధికారుల వ్యవహార శైలిపై నేను సంతోషంగా లేను: సీఎం రేవంత్

హైదరాబాద్: "గతంలో ప్రజాప్రతినిధులు ఏవైనా అంశాలను ప్రస్తావిస్తే 70, 80 శాతం మంది అధికారులు అందులోని లోటుపాట్లు, చట్ట విరుద్ధతను వివరించేవారు. వాటితో ఏ విధంగా సమస్య వస్తుందో చెప్పారు. ఇలా చేస్తే ప్రజలకు, రాష్ట్రానికి, మీకూ ఇబ్బందేనని వివరించి నాయుకులకు జ్ఞానోదయం కల్పించేవారు. ఈ రోజుల్లో అలా చేయడం తగ్గిపోయింది. మేం ఒక తప్పు చేయాలంటే.. ఒకటేంది సార్ మూడు చేద్దాం బాగుంటుంది. బలంగా ఉంటుంది. మళ్లీ మళ్లీ ఎందుకు.. రేపు కొత్తగా మూడు తప్పులు చేయువచ్చుంటున్న అధికారులను చూస్తున్నాం.

ఇది సమాజానికి మంచిదికాదు" అని ముఖ్యుమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణలో ఉన్నప్పుడే ఐఏఎస్, ఐపీఎస్‌లు సివిల్ పంచాయితీలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం తెలంగాణ ఐఏఎస్ అధికారుల ఇనిస్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రచించిన 'లైఫ్ ఆఫ్ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత సివిల్ సర్వెంట్ల ధోరణి బాగోలేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే...

"ప్రజాప్రతినిధులు తమ వద్దకు వచ్చిన వాళ్లను సంతోషపెట్టాలనో, తనకు సంతోషం కలగాలనో కొన్ని ఆదేశాలిస్తుంటారు. వాటిని విశ్లేషించాల్సిన బాధ్యత అధికారులదే. సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులకు కేటాయించే బాధ్యతలకు వారి చదువులు, నేపథ్యంతో సంబంధం ఉండదు. ఇంజనీరింగ్ నేపథ్యం ఉన్నవారికి వైద్యారోగ్య శాఖ, ఏమీ చదువుకోని వారికి విద్యాశాఖ, బాగా చదువుకున్న వారికి కార్మిక శాఖ ఇవ్వొచ్చు. అందుకే మాకు అవగాహన కల్పించడానికి, నిర్ణయాలు తీసుకోవడంలో తోడ్పాటు అందించడానికి సచివాలయ బిజినెస్ రూల్స్ ప్రకారం

(మిగతా 2వ పేజీలో)

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే... అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు. నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని... ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు నిత్యం పనిచేస్తున్నామని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు తెచ్చామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించామని చంద్రబాబు వెల్లడించారు.

## 'మిగులు' రాష్ట్రంగానే అప్పగించాం

**మా పదేళ్ల పాలన తరువాత కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రమే**
**ప్రజల దశాబ్దాల కష్టాలు తీర్చేందుకే అప్పులు తెచ్చాం**
**తెచ్చిన అప్పు ప్రతి పైసా రాష్ట్రాభివృద్ధికే ఖర్చు చేశాం**
**పదేళ్లలో రూ.125 లక్షల కోట్ల అప్పు చేసింది బీజేపీ సర్కారే**
**ఆ అప్పులన్నీ కార్పొరేట్ శక్తుల రుణాల మాఫీకే**
**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ కౌంటర్**
**రాష్ట్ర అప్పులపై కేంద్ర మంత్రికి బహిరంగ లేఖ**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి పదేళ్లు పాలించిన బీఆర్ఎస్.. అధికారం నుంచి దిగిపోయేనాడు కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రంగానే కాంగ్రెస్‌కు అప్పగించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే సమయంలో రాష్ట్రానికి రూ.70 వేల కోట్ల వరకు అప్పు ఉందని.. అప్పులను మిగులు బడ్జెట్‌తో ముడిపెట్టడం సమంజసం కాదని అన్నారు. పదేళ్లలోనే రూ.125 లక్షల కోట్ల అప్పు చేసిన బీజేపీ ప్రభుత్వానికి అప్పులపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం

(మిగతా 2వ పేజీలో)




## రాహుల్ గాంధీపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



## ప్రసంగాలు కాదు, యువతకు ప్రోత్సాహం కావాలి

**డ్రోన్ల తయారీ రంగంలో మనం బలమైన పోటీదారుగా ఎదగాలి**
**కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూచన**

## ఏటా రూ.9 లక్షల కోట్ల వస్త్ర ఎగుమతులు

### గడువు కంటే ముందే లక్ష్యం సాధిస్తాం

### 'భారత్ టెక్స్'లో ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం



న్యూఢిల్లీ: ఇండియా నుంచి ప్రతిఏటా రూ.9 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. 2030ని డెడ్‌లైన్‌గా విధించింది. అయితే, గడువు కంటే ముందే అనుకున్న లక్ష్యం సాధిస్తామన్న విశ్వాసం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆదివారం 'భారత్ టెక్స్%-%2025' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వస్త్రాల ఎగుమతిలో ప్రస్తుతం మన దేశంలో ప్రపంచంలో ఆరో స్థానంలో ఉందని తెలిపారు. మనం ప్రతిఏటా రూ.3 లక్షల కోట్ల విలువైన వస్త్రాలు ఎగుమతి చేస్తున్నామని వెల్లడించారు. దీన్ని మూడు రెట్లు పెంచాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలతో వస్త్ర టెక్స్‌టైల్ రంగం గణనీయమైన ప్రగతి సాధించిందని హర్షం వ్యక్తంచేశారు. ఈ రంగంలో విదేశీ పెట్టుబడులు రెండు రెట్లు పెరిగాయని చెప్పారు. మనం ఇలాగే కష్టపడి పనిచేస్తే గడువు కంటే ముందే ఏటా రూ.9 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను ఎగుమతి చేయగలమని స్పష్టంచేశారు. టెక్స్‌టైట్ రంగంలో ఒక యూనిట్ ఏర్పాటు చేయడానికి రూ.75 కోట్లు అవసరమని, దీంతో 2,000 మందికి ఉపాధి లభిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ రంగంలో అడుగుపెడుతున్న ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని బ్యాంక్‌లకు సూచించారు. వస్త్ర పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన కార్మికులకు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 5ఎఫ్ విజన్‌ను ప్రధానమంత్రి ప్రతిపాదించారు. ఫామ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్. ఈ విజన్‌తో రైతులకు, నేత కార్మికులకు, డిజైనర్లకు, వ్యాపారులకు నూతన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఉద్ఘాటించారు. వస్త్ర పరిశ్రమకు కావాల్సిన నూతన పరికరాల తయారీ కోసం ఐఐటీల వంటి విద్యా సంస్థలతో కలిసి పనిచేయాలని వ్యాపారులకు సూచించారు. భారత్ టెక్స్ ఇప్పుడు అంతర్జాతీయ కార్యక్రమంగా మారిందన్నారు. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. హై%-%గ్రేడ్ కార్బన్, ఫైబర్ తయారీ దిశగా మన దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

# ఒక తప్పు చేయాలంటే.. 3 చేద్దామంటున్నారు: సీఎం రేవంత్

అధికారులను ఇస్తారు. ఆ అధికారులు ఏ ఫైల్ వచ్చినా నోట్ ఫైల్ తయారు చేయడమే కాకుండా మాకు వివరించాలి. కానీ ఇవ్వాళ, రేపు అదేమీ ఉండటం లేదు.

**శిక్షణలోనే సివిల్ పంచాయతీలు..**

ఎంతో మంది అధికారులు ఎన్నో త్యాగాలు చేసి దేశానికి సేవచేశారు కాబట్టే మన దేశం ఇంతగా బలపడింది. ఆర్థికంగా నిలదొక్కుకుంది. నేడు వస్తున్న కొత్త తరం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రాజకీయ నాయకులనే కాదు, సమాజంలో ఉన్న చెడులన్నింటినీ కూడా ఆదర్శంగా తీసుకుంటున్నారు. కొత్తగా ఎంపికైన ఐఏఎస్, ఐపీఎస్‌లు శిక్షణలో ఉన్నప్పుడే పోలీసు స్టేషన్లకు వెళ్లి డ్రెస్ వేసుకుని కూర్చుని, సివిల్ పంచాయతీలు తెంచడానికి ప్రయత్నిస్తుండటం దురదృష్టకరం. కొందరిలోనైనా మార్పు రావాలనే ఈ విషయాలను ఈ వేదిక మీద పంచుకుంటున్నాను.

**ఏసీ అనే జబ్బు ఏమో..**


ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలను వారి సర్వీస్ బుక్స్‌లో రికార్డు చేయాలని సీఎస్‌ను పదేపదే కోరుతున్నాను. అసలిప్పుడు అధికారులు ఏసీ రూమ్‌ల నుంచి బయటికి వెళ్లడానికే వెనకాడుతున్నారు. నాకు తెలియదు.. అది ఏసీ అనే జబ్బు ఏమో. ఐఏఎస్, ఐపీఎస్ ఒక జిల్లాకు నేతృత్వం వహించినప్పుడు ప్రజల దగ్గరికి వెళితే వచ్చే అనుభవమే గొప్పది. ఆ తర్వాత ఒకరి తర్వాత ఒకరు పంపించే ఫైళ్లు చూడటమే ఉంటుంది. సచివాలయానికి వస్తే ప్రజలతో మాట్లాడే అవకాశం కోల్పోతారు.

**అధికారుల తీరుతో సంతోషంగా లేను**

నేను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జెడ్పీటీసీగా ఉన్నప్పుడు విశాలంగా ఉన్న ఆ జిల్లా ఒక మూల నుంచి మరో మూలకు అంబాసిడర్ కారులో చేరాలంటే ఏడెనిమిది గంటలు పట్టేది. ఆ రోజుల్లో ఐఏఎస్‌లు, ఐపీఎస్ అధికారులు అచ్చంపేట అడవుల్లోకి వెళ్లి ఆదివాసీల సమస్యలు తెలుసుకుని, మళ్లీ తిరిగి వచ్చేందుకు రోజులు పట్టేది. అప్పట్లో నేతల కంటే అధికారులే ప్రజలతో మమేకమయ్యేవారు. కలెక్టర్ వద్దకు వెళ్తే తమ సమస్య పరిష్కారం అవుతుందన్న గొప్ప నమ్మకం ప్రజల్లో ఉండేది. కలెక్టర్ తమ గూడేనికి వచ్చి సమస్యలు విన్నారని గొప్పగా చెప్పుకునేవారు. శిక్షణ ఐపీఎస్‌లకు కానిస్టేబుల్ డ్యూటీలు వేసి నైట్ పెట్రోలింగ్ వంటి క్షేత్రస్థాయి విధుల్లో ఉండే సాధకబాధకాలపై అవగాహన కల్పించేవారు. ఇప్పుడు వ్యవస్థ ఎక్కడికి పోతోందో నాకు తెలియదుగానీ.. జరుగుతున్న పరిణామాలు, అధికారుల వ్యవహార శైలితో నేను సంతోషంగా లేను. నేను అందరి గురించి మాట్లాడటం లేదు. సీఎంగా నాకున్న పరిమిత అనుభవాన్ని పంచుకుంటున్నాను.

**నిబద్ధత గల అధికారులకు గుర్తింపు ఉంటుంది**

అధికారుల ఆలోచనలో, విధానంలో మార్పు రావాలి. నిబద్ధత గల అధికారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది. వచ్చీ రాగానే పోస్టింగ్ రాకపోవచ్చు. రాష్ట్రానికి, ప్రజలకు ఏమైనా చేయాలనుకున్నప్పుడు నిబద్ధత గల అధికారి ఎక్కడ ఉన్నాడో వెతికి మరీ పోస్టింగ్ ఇస్తాం. మా పనితీరు బాగుండాలంటే అధికారుల పనితీరు బాగుండాలి. మేం విధాన నిర్ణయాలు చేయగలం. అమలు చేయాల్సింది అధికారులే. సీనియర్, రిటైర్డ్ ఐఏఎస్‌లతో సమావేశాలు




నిర్వహించి వారి అనుభవాలను ఇప్పటి అధికారులకు తెలియజేయానికి ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు ఉపయోగపడే, పేదోడికి సహాయపడాలనే ఆలోచన చేయాలి. అంతేతప్ప ఏ విధంగా అడ్డు వేయాలి, ఏవిధంగా ఇబ్బంది పెట్టాలి, ఏ విధంగా నెగిటివ్ కామెంట్స్ రాయాలనే ఆలోచన తగ్గించుకుని సానుకూల దృక్పథం చూపితే చాలా కాలం గుర్తుండిపోతారు.

**ఈ పుస్తకం నుంచి ఎంతో నేర్చుకోవచ్చు**

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు తన జీవిత కాల అనుభవాలన్నీ నిక్షిప్తం చేసి తీసుకొచ్చిన ఈ పుస్తకం దేశానికి సేవలు అందించబోయే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాజకీయ నాయకులకు బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటిది. ఆరు దశాబ్దాల తన అనుభవాలను ఒక పుస్తకంలో నిక్షిప్తం చేయడం క్లిష్టమైన పని. ఇందులో గోపాలకృష్ణ విజయవంతం అయ్యారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ నుంచి ప్రస్తుత ప్రధాని మోదీ వరకు అందరితో తనకున్న అనుభవాలను ఆయన పుస్తకరించారు. కొత్తగా సర్వీస్‌లో చేరే అధికారులు ఇలాంటి అనుభవాలను చదవడం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చు.

**వారి బాటలో నడవాలి..**

మాజీ ఐఏఎస్ శంకరన్ అణగారిన వర్గాల పట్ల నిబద్ధతతో పనిచేసి గొప్ప పేరు సాధించారు. మరో మాజీ ఐఏఎస్ టీఎన్ శేషన్ దేశంలో ఎన్నికల సంఘం ఒకటి ఉందని అందరికీ తెలియజేసిన గొప్ప అధికారి. ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాలే నేడు దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోవడానికి బాటలు వేసింది. వారి అనుభవాల నుంచి నేటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నేర్చుకోవాలి..” అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిస్కంల నష్టాలు 67,276 కోట్లు

**వీటిలో టీజీఎస్పీడీసీఎల్ నష్టాలు రూ.47,239.15 కోట్లు..**

**టీజీఎన్పీడీసీఎల్‌వి రూ.20,036.92 కోట్లు**

**విద్యుత్ కొనుగోళ్లకు అధిక వ్యయం చేయడమే కారణం**

**ఈఆర్సీకి నివేదించిన దక్షిణ, ఉత్తర తెలంగాణ డిస్కంలు**



హైదరాబాద్: రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు ఆర్థిక సంక్షోభం అంచున కొట్టుమిట్టాడుతున్నాయి. ఏటేటా పేరుకుపోతున్న నష్టాలు కొండలాగా పెరిగి చివరకు డిస్కంలను దివాళా పట్టించేలా మారాయి. ఉత్తర/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్ / టీజీఎస్పీడీసీ ఎల్)లు రాష్ట్రంలో విద్యుత్ సరఫరా చేస్తున్నాయి. ఏటేటా పెరిగిపోతున్న రెండు డిస్కంల ఆర్థిక నష్టాలు 2023%-%24 నాటికి రూ.67,276.07 కోట్లకు ఎగబాకాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ)కి ఇటీవల రెండు డిస్కంలు సమర్పించిన 2025%-%26కి సంబంధించిన డిస్ట్రిబ్యూ షన్ బిజినెస్, వీలింగ్ టారిఫ్ ప్రతిపాదనలపై విద్యుత్ రంగ నిపుణుడు ఎం.వేణుగోపాల్ రావు లేవనెత్తిన పలు అభ్యంతరాలకు వివరణ ఇస్తూ ఈ వివరాలు వెల్లడించాయి.

**నష్టాల్లో దక్షిణ తెలంగాణ డిస్కం టాప్**

దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి ఐదు జిల్లాల్లో వినియోగదారులకు విద్యు త్ సరఫరా చేసే టీజీఎస్పీడీసీఎల్ 2023%-%24లో రూ.4,909. 53 కోట్ల నష్టాలను మూటగట్టుకోగా.. సంస్థ మొత్తం నష్టాలు రూ.47,239.15 కోట్లకు ఎగబాకాయి. ఇక ఉత్తర తెలంగాణలోని ఐదు ఉమ్మడి జిల్లాల్లో విద్యుత్ సరఫరా చేసే టీజీఎన్పీడీసీఎల్ 2023%-%24లో రూ.1441.18 కోట్ల నష్టాల ను చవిచూడగా మొత్తం రూ.20,036.92 కోట్లకు పెరిగిపోయాయి. అంటే, రెండు డిస్కంలు కలిపి 2023%-%24లో రూ.6350.71 కోట్ల నష్టాలను మూటగట్టుకున్నట్టు ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఏటేటా నష్టాలు ఇదే తీరులో కొనసాగితే మరో ఐదారేళ్లలో నష్టాల మొత్తం రూ.లక్ష కోట్లకు చేరే సూచనలు కనిపిస్తున్నాయి.

**సర్కారు అదనపు సహాయం ఇస్తేనే..**

పెరిగిన విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లు వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడం కోసం విద్యుత్ కొనుగోళ్లకు అధిక వ్యయం చేయడంతోనే భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రెండు డిస్కంలు స్పష్టం చేశాయి. అయితే, ప్రభుత్వ శాఖలకు సరఫరా చేసిన విద్యుత్‌కి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు టీజీఎస్పీడీసీఎల్ పేర్కొంది. వివిధ గ్రాంట్లు, పథకాల కింద ప్రభుత్వం అదనపు సహాయాన్ని అందిస్తే నష్టాలను అధిగమిస్తామని టీజీఎస్పీడీసీఎల్ వివరించింది.

# మోదీ-ట్రంప్ భేటీ తర్వాతే భారత్‌కు అమెరికా భారీ షాక్!

భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన అలా ముగించి ఇలా వచ్చారో లేదో.. భారత్‌కు ట్రంప్ భారీ షాకిచ్చారు. భారత్, బంగ్లాదేశ్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహిస్తున్నారు. ఎలోన్ మస్క్ సూచన మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు. పర్యటన సమయంలో ఇద్దరు నేతలు అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేసేలా ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి కేటాయించే 21 మిలియన్ల డాలర్లను, బంగ్లాదేశ్ రాజకీయాల్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన 29 మిలియన్ల డాలర్ల మొత్తాన్ని తగ్గించాలని అమెరికా నిర్ణయించినట్లు ఎలోన్ మస్క్ ప్రభుత్వ సామర్థ్య విభాగం డోజ్ ఆదివారం ప్రకటించింది. ఇదే విషయాన్ని డోజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, డొనాల్డ్ ట్రంప్‌ని ప్రధాని మోదీని కలిసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మరోవైపు బంగ్లాదేశ్‌లో, రాజకీయ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పాలనను మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అమెరికా ఆదేశానికి 29 మిలియన్ డాలర్లను కేటాయిస్తుండేది. తాజాగా ఆ నిధుల కేటాయింపుల్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. హింసాత్మక నిరసనల మధ్య షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని సైన్యం గద్దె దించడంతో దేశం రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. హసీనా భారత్‌కు వచ్చిన తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నప్పటికీ, రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అమెరికా ప్రభుత్వం తన విదేశాంగ విధాన వ్యూహాల్లో



భాగంగా వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, పాలన కార్యక్రమాలకు తరచుగా నిధులు సమకూరుస్తుంది. అలా భారత్‌లో ఓటింగ్ శాతం పెరగడానికి డబ్బు ఖర్చు చేస్తుంది. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకుంటుంది. భారత్‌లాంటి ప్రజాస్వామ్య దేశాల్ని ప్రోత్సహించడం ద్వారా చైనా వంటి దేశాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

# ‘మిగులు’ రాష్ట్రంగానే అప్పగించాం

అప్పుల కుప్ప అయిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను తిప్పికొడుతూ.. ఆదివారం కేటీఆర్ బహిరంగ లేఖ విడుదల చేశారు.

**తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చాం**

‘గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుగా తెచ్చిన ప్రతి పైసాను పెట్టుబడిగా వినియోగించి మా ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. సమైక్య రాష్ట్రంలో తీవ్ర విధ్వంసానికి గురైన తెలంగాణ ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా మార్చి దేశంలోనే అగ్రగామిగా నిలిపాం. అప్పులున్నంత మాత్రాన ఒక రాష్ట్రం వెనకబడినట్టు కాదు. తెచ్చిన అప్పుతో తాగు, సాగునీటి కష్టాలను శాశ్వతంగా తొలగించే ప్రాజెక్టులను నిర్మించాం. భారీ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులను ఉపయోగించాం’ అని వివరించారు. కేంద్ర ప్రభుత్వం లాగా తెచ్చిన అప్పులతో కార్పొరేట్ శక్తుల లక్షల కోట్ల రుణాలు మాఫీ చేయలేదని అన్నారు.

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం**

కేంద్ర బడ్జెట్లో, రైల్వే కేటాయింపుల్లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఖజానా నింపే స్థాయికి తెలంగాణను తీర్చిదిద్దితే, బహుమానంగా అవమానాలు మిగిలిస్తున్నారా? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు ఒక్క పైసా కేటాయించలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత ఖర్చులతో చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా వందశాతం ఇళ్లకు మంచినీళ్లిస్తే, దాన్ని కూడా జల్ జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్లా కనెక్షన్లు ఇచ్చామని కేంద్రం ఖాతాలో వేసుకోవడం విడ్డూరంగా ఉందని కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తెరిపించాలని కోరినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా దక్కిందేమీ లేదని అన్నారు.

# రాహుల్ గాంధీపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్: రాహుల్ గాంధీ కులం, మతం, జాతి లేనివాడంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వదేశీ మేళా ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో కులం, మతంపై చర్చ జరుగుతుండటం దురదృష్టకరం. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. “రాహుల్ తల్లి సోనియా గాంధీ క్రిస్టియన్. రాహుల్ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ. రాహుల్ మాత్రం బ్రాహ్మణ్ అంటున్నారు. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే.. రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందన్న కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్” అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 10 శాతం ముస్లింలను బిసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుంది?. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలి. హిందూ బీసీలకు 42 శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుంది. మమ్మల్ని మతతత్వ వాదులు అన్నా పర్వాలేదు” అని బండి సంజయ్ చెప్పారు.

# ప్రసంగాలు కాదు, యువతకు ప్రోత్సాహం కావాలి

**డ్రోన్ల తయారీ రంగంలో మనం బలమైన పోటీదారుగా ఎదగాలి**

**కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూచన**

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ)పై కేవలం మాటలు చెబితే సరిపోదని, నిర్మాణాత్మక కార్యాచరణ కావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మన పోటీదార్లు ఏఐలో నూతన సాంకేతిక విధానాలతో ముందుకు దూసుకెళ్తుంటే, మన ప్రధాని నరేంద్ర మోదీ టెలిప్రాంప్టర్‌తో ప్రసంగాలు ఇవ్వడానికే పరిమితం అవుతున్నారని ఆక్షేపించారు. మన దేశంలో ప్రతిభకు కొదవ లేదని, కావాల్సిందల్లా ప్రోత్సాహమేనని సూచించారు. బలమైన ఉత్పత్తి వ్యవస్థను నిర్మించాలన్నారు. ఉత్త మాటలు పక్కనపెట్టి, నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, తద్వారా మన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని తెలిపారు. ఈ మేరకు రాహుల్ శనివారం ‘ఎక్స్’లో పోస్టు చేశారు. యుద్ధరీతుల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టేలా డ్రాగన్ దేశం చైనా అత్యాధునిక డ్రోన్ల ఉత్పత్తి ప్రారంభించిందని వెల్లడించారు. డ్రోన్ల తయారీ రంగంలో మనం బలమైన పోటీదారుగా ఎదిగేలా ఒక సమగ్ర వ్యూహాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ టెక్నాలజీపై 9 నిమిషాల నిడివి గల వీడియోను రాహుల్ గాంధీ షేర్ చేశారు. భవిష్యత్తు అవసరాల కోసం ఇలాంటి సాంకేతికతను అభివృద్ధి చేయగల ప్రతిభ, ఇంజనీరింగ్ స్కిల్స్ ఇండియాకు ఉన్నాయని స్పష్టంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తాను మాట్లాడిన వీడియోను సైతం రాహుల్ గాంధీ షేర్ చేశారు. యుద్ధ రంగంలో డ్రోన్ల ప్రాధాన్యతను ఆయన ఈ వీడియోలో ప్రస్తావించారు.




# అమెరికా నుంచి అమృత్‌సర్‌కు.. 116మంది భారత అక్రమ వలసదారుల రాక

అమృత్‌సర్: అమెరికా నుంచి భారత అక్రమ వలసదారులతో కూడిన రెండో విమానం శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో అమృత్‌సర్ విమానాశ్రయంలో ల్యాండయింది. రాత్రి 10 గంటలకు రావాల్సిన ఈ విమానం ఆలస్యమైంది. ఈ విమానంలో 119 మంది వలసదారులను పంపుతామని అమెరికా అధికారులు ప్రకటించినా, 116 మంది మాత్రం వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీరిలో అత్యధికంగా పంజాబ్‌కు చెందిన 65 మంది ఉన్నారు. ఆ తర్వాత హర్యానాకు చెందిన 33 మంది, గుజరాత్ నుంచి 8 మంది, యూపీ, గోవా, మహారాష్ట్ర, రాజస్తాన్‌ల నుంచి ఇద్దరు చొప్పున, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీరంతా 18%-%30 ఏళ్ల మధ్య వారేనని అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా నుంచి మొదటి విడతలో ఈ నెల 5న 104 మంది అక్రమ వలసదారులు భారత్‌కు రావడం తెలిసిందే.

## బ్రాహ్మణ కుల ధ్రువీకరణ పత్రముల కొరకు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం వారిని సంప్రదించండి.

జనసముద్రంఫిబ్రవరి 16 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.



Ews కొరకుఅప్లై చేసు కొనే విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి. %జుఎం% కొరకు దరఖాస్తు చేసుకునే బ్రాహ్మణ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రములు పొందుట కొరకు మీసేవ ద్వారా దరఖాస్తుఅప్లై చేయు వారికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ద్వారా సిఫార్సు లెటర్ ఇవ్వబడును. కావున బ్రాహ్మణ కుల ధ్రువీకరణ పత్రముల కొరకు దరఖాస్తు చేయువారు మాతో సంప్రదించి సిఫార్సు లెటర్ పొందగలరని,గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ తెలిపారు.గతంలో మా సంఘ సిఫార్సు లెటర్స్ ద్వారా మీ సేవ నుండి అనేకమంది బ్రాహ్మణులు కుల ధ్రువీకరణ పత్రములు పొంది ఉన్నారని రవికుమార్ శర్మ తెలియజేశారు.



## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.16) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ (అన్నవరం) గ్రామ%శీ%లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలిమేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరియు శివాలయము పున: ప్రతిష్టకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని అహ్వానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్,బీబీనగర్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు (మాజీ సర్పంచ్ రహీం ఖాన్ గూడ),మంచాల రవికుమార్,మాజీ సర్పంచ్ గన్నేబోయిన సత్యనారాయణ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు,మక్తల శ్రీశైలం గౌడ్,పంజాల రామారావు గౌడ్,అల్వాల కాటమయ్య గౌడ్,గడ్డం రవి,ఎలిమినేటి శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి కి పాలభిషేకం చేసిన జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16

30 సంవత్సరాల కల కాంగ్రెస్ వల్ల సాధ్యం అయిందని ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత ఇది సామజిక ఉద్యమం ఓ చారిత్రక నిర్ణయం తీసుకున్న దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మాదిగల విషయం లో ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టించుకున్న వారు లేరని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కృష్ణ మాదిగ ఉద్యమ కృషికి వర్గీకరణ ఫలితం , రేవంత్ రెడ్డి రాజకీయ జీవతంలో ఆయన ఎదిగిన ప్రతి చోట మాదిగలు ఆయనకు తోడుగా నిలిచారు అందుకు కృతజ్ఞతగా మాదిగల రుణం రేవంత్ రెడ్డి వర్గీకరణ ద్వారా తీర్చేసుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ దూమల్ల రమేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్య ఏఎంసి డైరెక్టర్ రేగుంట ప్రదీప్ జిలకర గంగన్న దూమల్ల ప్రవీణ్,చంద్రయ్య, ఈర్నాళ్ళ గంగన్న, జిలకర నర్సయ్య,వెంకటస్వామి,వెంకటేష్, శ్రీనివాస్,వినయ్, రాజకుమార్, జై కుమార్, ఐలవేణి శ్రీను తదితరులు పాల్గొన్నారు



## నాసిరకం విద్యుత్ స్తంభాల నిర్మాణం పట్టించుకోని అధికార యంత్రాంగం

ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 16 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండల వ్యాప్తంగా నిర్మాణం చేస్తున్న నూతన విద్యుత్ స్తంభాలు పూర్తిస్థాయిలో నాసిరకమని గుర్తించవచ్చు నిర్మాణం ప్రారంభంలోనే విద్యుత్ స్తంభాలు విరిగిపడడం విద్యుత్ స్తంభాల సిమెంట్ మెటీరియల్ చిప్స్ మెటీరియల్ ఇనుము మెటీరియల్ నాసిరకమని తెలుస్తుంది ఇలాంటి విద్యుత్ స్తంభాల నిర్మాణం వల్ల చిన్నపాటి గాలి వర్షం ఇలాంటి సమయాలలో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని విరిగిపడి ఉన్నవిద్యుత్ స్తంభాలను గమనిస్తున్న చూస్తున్న ప్రజలు తెలుపుతున్నారు సంబంధిత అధికారులు నాసిరకం విద్యుత్ స్తంభాల నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యమైన విద్యుత్తు స్తంభాలను నిర్మాణం చేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ప్రజలు తెలుపుతున్నారు.

# జ్ఞాన విగ్నేష్ వస్త్రాలు వితరణ

## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అన్న సంతర్పణ

ఓబులవారిపల్లి, జన సముద్రం న్యూస్ జనవరి 16

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మండలంలోని ప్రధాన సత్యమ్మ దేవాలయం సమీప నివాస వాస్తవ్యులు కీర్తిశేషులు గుండు బోయిన నారాయణ గారి కుమారుడు ఓబులవారిపల్లె మండల ప్రధాన పోస్ట్ ఆఫీస్ కార్యాలయం సబ్ పోస్ట్ మాస్టర్ గుండు బోయిన శ్రీనివాసులు యాదవ్ గుండు బోయిన సుజాత దంపతుల కుమారుడు జ్ఞాన విగ్నేష్ బీటెక్ విద్యావంతులు వారికి ఉన్నత విద్య అత్యున్నత ర్యాంకులు సాధించాలని రాష్ట్రములోనే ఉత్తమ విద్యావంతులుగా గుర్తింపు రావాలని సదరు మండలంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు దాదాపు 80 మందికి నూతన వస్త్రాలను అందించారు నూతన వస్త్రాలు అందుకున్న ప్రతి ఒక్కరు గుండుబోయిన జ్ఞాన విగ్నేష్ ఉన్నత విద్యావంతులు ఉన్నత ప్రభుత్వ ఉద్యోగులు కావాలని జీవనజ్యోతి ఆనంద నిలయం నకు ఎల్లవేళలా అండగా నిలవాలని ప్రత్యేకంగా కృతజ్ఞతలు ద్వారా నూతన వస్త్రాలను అందుకున్న ప్రతి ఒక్కరూ దీవెనలు అందించారు అలాగే ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ప్రత్యేకంగా స్పెషల్ భోజనాలను ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చిన ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి సహాయం చేయడం మానవ ధర్మం అను నినాదాలు పైన పుట్టినరోజులు కావచ్చు పెళ్లి రోజులు కావచ్చు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కలదని ప్రత్యేకంగా జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ద్వారా జీవనజ్యోతి ఆనంద నిలయం గౌరవ అధ్యక్షులు అరుణ రెడ్డి తెలిపారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 9030068619, 73828 68619, 9703105755,7386101853 కూడా



## గంగమ్మ జాతర ఏర్పాట్లును పరిశీలించిన మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ పిబ్రవరి 16

లక్కడిపల్లి మండల పరిధిలోని అంతపురం గంగమ్మ ను ఆదివారం రాష్ట్ర రవాణ, యువజన %ఊ% క్రీడా శాఖ మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. రాయలసీమకె తలమానికమైనటువంటి శ్రీ అనంతపురం గంగమ్మ జాతర మార్చి 1,2వ తేదీల్లో జరుగుతున్నదున జాతర ఏర్పాట్లును పరిశీలించి ఆలయంలో జరుగుతున్నటు వంటి మరమ్మత్తు పనులు మరియు ఆలయానికి వేస్తున్నటువంటి రంగుల పనులపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అంత రాయం జరగకుండా త్రాగునీరు,చలవ పందిళ్ళు, క్యూలైన్లు,స్నానపుగదులు మరుగుదొడ్లు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఇంచార్జ్ తహసీల్దార్ మరియు ఆలయ ఈవో శ్రీనివాసులకి సూచించారు . జాతరకు వచ్చే భక్తుల జాగారం కొరకు అనేక సంస్కృతిక కార్యక్రమాలతో పాటు చెక్క భజనలు, జబర్దస్త్,రేలారేరేలా డాన్స్ ప్రోగ్రాం తో పాటు వినోద కార్యక్రమాలు చేపట్టి భక్తులను వినోదింప చేయాలని మండల నాయకులకు సూచించారు. అనంతరం ఆలయ పూజారులు చెల్లు గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో దృశ్యాలవతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో



లక్కీరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ తో పాటు, ఆలయ పూజారులు గురుస్వామి వెంకటేస్ యాదవ్, ఆదిమూలం రామచంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్,చెన్నకృష్ణ రెడ్డి,కావలి ఆంజనేయులు, రవిశంకర్ రాయల్, ఆర్కే హేమంత్, జనార్ధన్ మొదలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు





## రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా బెస్ట్ ఆక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్ లకు సత్కారం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 16, మాచర్ల.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భముగా ఈ రోజు పల్నాడు జిల్లా,హెడ్ క్వార్టర్ లో బెస్ట్ ఆక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లను సత్కరించినారు. ఈ కార్యక్రమములో శ్రీ లోకనాథం ట్రాఫిక్ సీఐ , శివనాగేశ్వరరావు, నవ్య మరియు డీపిటీవో/పల్నాడు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమములో జిల్లా స్థాయిలో మరియు డిపో స్థాయిలో ఎక్కువ కాలం యాక్సిడెంట్లు లేకుండా ఉన్న డ్రైవర్లను క్యాష్ అవార్డులతో సత్కరించినారు. ఈ సందర్భంగా మాచర్ల డిపో కు చెందిన బెస్ట్ డ్రైవర్లను 1) పి. శ్రీనివాసరావు, 2)పివి.నాయక్ మరియు 3)ఎన్ బి. నాయక్ లను వరుసగా రూ. 1000/-,750/ మరియు 500/- లతో క్యాష్ అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి మరియు పలువురు ఆర్టీసీ డ్రైవర్ లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 16

నాయకురాలు మాజీ జడ్పిటిసి తాళ్లూరు రాధా రాణి ఆధ్వర్యంలో ఎర్రగుంటపల్లి గ్రామ పంచాయతీ పొట్టి మాణిక్యంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈరోజు ఎమ్మెల్సీ ఓటర్స్ ను కలిసి ఓటు వేసే విధానం చెప్పి మొదటి ప్రాధాన్యత ఓటుని పేరాబత్తుల రాజశేఖరం వేసి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ఎన్నుకోమని విజ్ఞానులైన మీరు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరటం జరిగిందిఈకార్యక్రమంలో గోలి శాంతా రెడ్డి,వై వి సత్యనారాయణగారు, ఆది జగన్ గోలి సత్యనారాయణరెడ్డి, నాగబాబు,సీతారామరాజు, రామారావు, నాయకులు కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నాయకులు,గ్రాడ్యుయేట్ ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


## బలభద్రపురం ఆంధ్రా షిర్డీ సాయి 20 వ వార్షికోత్సవ వేడుకలు కి సర్వం సిద్ధం






జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఫిబ్రవరి:16 తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో కెనాల్ రోడ్డు లో ఉన్న శ్రీ ఆంధ్రా షిర్డీ సాయినాధుని 20వ వార్షికోత్సవ వేడుకలు కి సర్వం సిద్ధం చేసినట్టు ఆలయకమిటీ చైర్మన్ సబ్బేళ్ల పురుషోత్తమరెడ్డి తెలియచేశారు.. ఆహ్లాద కరమైన వాతావరణంలో అతి సుందరాతిసుందరంగా నిర్మాణం అయ్యి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆంధ్ర షిర్డీ సాయినాధుని 20వ వార్షికోత్సవ వేడుకలు17వ తేది సోమవారం జరుపుకొంటున్న నేపథ్యంలో భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి బాబా వారిని దర్శనం చేసుకొంటారు. ఆరోజు ఉదయం 5.15నిముషాలు కు కాకడ హారతి తో మొదలు అయ్యి గణపతి పూజ, గణపతి హెూమం ఉదయం8గంటలకు1008లీటర్లు ఆవుపాలుతో స్వామివారికి అభిషేకం జరుగుతుంది. భక్తులు ప్రతీ ఒక్కరు స్వామి వారు అభిషేకం లో పాల్గొని భక్తి తో దర్శనం చేసుకొంటారు.అనంతరం మధ్యాహ్నం11గంటల నుండి భారీ అన్నప్రసాదం సమారాధాన కార్యక్రమం జరుగుతుంది. మధ్యాహ్నం 2గంటలకు బలభద్రపురం గ్రామపుర వీధుల్లో బాబావారి రథోత్సవం జరుగుతుంది. దూర ప్రాంతాలు నుండి వచ్చే భక్తులు కి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అంతేకాకుండా స్వామి వారి భక్తులు అందరూ సోమవారం రోజున వచ్చి బాబా వారు వార్షికోత్సవ వేడుకలు లో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించాలి. అని ఆలయ కమిటీ చైర్మన్ సబ్బేళ్ల పురుషోత్తమ రెడ్డి తెలియచేశారు...

## శ్రీ కంచల మైసమ్మ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.16)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మీదితాండ (నెమురగోముల) గ్రామంలోని శ్రీ కంచల మైసమ్మ దేవి 13వ వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.అనంతరం ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి గెలుపొందిన ఈగల్ టీం సభ్యులకు,రెండవ బహుమతి గెలుపొందిన శివాజీ యూత్ సభ్యులకు ధర్మకర్తలు పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో బహుమతులు మరియు నగదు పారితోషికం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా క్రికెట్ టీం సభ్యులకు అందజేయడం జరిగింది.వారితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపిటిసి లు గోలి నరేందర్ రెడ్డి,గూడూరు మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొమ్మిడి సుభాష్ రెడ్డి,మీది తండా మాజీ సర్పంచ్ ధరావత్ జయమ్మ వెంకటేష్,ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ నాయక్,వైస్ చైర్మన్ కిషన్ నాయక్,ఆలయ కమిటీ సభ్యులు చందర్ నాయక్,సురేష్ నాయక్,పరమేష్ నాయక్,జగన్ నాయక్,చత్రు నాయక్,నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,సంకూరి కృష్ణ,ఆలేటి నర్సింగ్ రావు,కొలిచెలిమ మల్లేష్,కోరిమిల్ల చిన్న గోపాల్ రెడ్డి,పాలకూర జంగయ్య గౌడ్,ఆముదాల చంద్రయ్య గౌడ్,చాకలి ఆగయ్య,కోరిమిల్ల కృష్ణారెడ్డి, పోగాకు మల్లేష్, ఆముదాల పాండుగౌడ్,రంగోల్ల వంశీ ముదిరాజ్,బండారు మహేందర్, రామవత్ సురేష్ నాయక్,కోరిమిల్ల శ్రీకాంత్ రెడ్డి,కొలిచెలిమ సురేష్,కుంచారపు సాయికుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి

లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ పీబ్రవరి 16

లక్కిరెడ్డిపల్లె మండలం పాలెం గొల్లపల్లె కు చెందిన రవి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి. సర్పంచ్ వెంకట రమణ, ఎంపిటీసీ శంకర్ నాయుడు, అంపాబత్తిన రమేష్ పాల్గొన్నారు.





## పలు వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జానసముద్రం న్యూస్ పీబ్రవరి 16

రామాపురం మండలం గువ్వలచెరువు గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన మాదరసు కరుణాకర్ కుమార్తె వివాహ వేడుకలలోనూఆరమడకల పల్లె కు చెందిన కీశే రామచంద్ర కుమారుని వివాహ వేడుకలలోనూ, నడించెర్ల గ్రామం కొత్తపల్లె కు చెందిన దాసరి నరసింహా రెడ్డి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి,శివయ్య సత్యాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.

దామరచర్ల మండలం.ఫిబ్రవరి 16.(జనసముద్రం న్యూస్): మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో ధీరావత్ మేఘ్యా నాయక్,బుజ్జి వారి కుమార్తె నవీన,రాజేష్ నాయక్ కి జరిగిన వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధిరావత్ స్కైలాబ్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ నందిని రవితేజ,మాజీ ఎంపిటిసి పాచు నాయక్,మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్,లింగా నాయక్,రామ్మూర్తి నాయక్,ఎర్ర నాయక్,నెహ్రూ,మల్లు నాయక్ మరియు గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఎంఎల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని మీడియా ద్వారా పట్టభద్రులను అభ్యర్ధించిన మాణిక్యాలరావు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 16.

ఉమ్మడి గుంటూరు-కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంఎల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్(టీడీపీ) కి ఈనెల 27న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా జగ్గయ్యపేట టౌన్లో లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మీడియా ద్వారా పట్టభద్రులను అభ్యర్థించడం జరిగింది.

# పామిడి లో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం కార్యక్రమం

**-కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే, డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు,**



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16 ( పామిడి )

పామిడి పట్టణం నందు ఉచిత కంటి ఆపరేషన్లు మెగా వైద్య శిబిరం ఆదివారం రోజున వాసవి కళ్యాణ మండపం నందు జరగినది. ప్రభుత్వ ఆయూష్ వైద్యాధికారి, మరియు. లయన్స్. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు. డాక్టర్, నల్ల పాటి తిరుపతి నాయుడు,శంకర్, కంటి ఆస్పత్రి.(బెంగులూరు) కంటి వైద్య. నిపునురాలు డాక్టర్, నేహా, కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు, నివారణ,చర్యలు గురించి తెలియజేశారు. బ్యాక్టీరియ . వైరస్, ఫంగస్ , సూక్ష్మ. క్రిములు: నుంచి. కళ్లను. రక్షించుకోమన్నారు. కళ్లు . మన శరీరంతో చాలా సున్నితమైన అవయవాలు వాటిని సంరక్షించుకోవాలన్నారు.కళ్లు దేవుడు య్నెక్క అత్యంత విలువైన బహుమతి అన్నారు. ఈ అంధమైన ప్రపంచాన్ని.చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి వైద్య నిపుణురాలు. డాక్టర్, నేహా, కంటి. చూపు మంధగించిన, 250 మందికి



కంటిపరీక్షలు నిర్వహించి. వారిలో. 68 మందిని కంటి ఆపరేషన్ కొరకు రెఫర్ చేశారు. పామిడి లయన్స్. క్లబ్ అధ్యక్షుడు. రఘువీర్ అన్నదాన. కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈవైద్య శిబిరం నందు లయన్స్ క్లబ్. అధ్యక్షుడు. రఘువీర్. ఉపాధ్యక్షుడు. పత్ర. శ్రీనివాసులు ప్రధానకార్యదర్శి . పీ శే జయరాం రావ్. కోషాధికారి. షేఖ్షా వలి. డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్. డాక్టర్, శాంతిప్రియ మరియు డాక్టర్ . మురళీ కృష్ణ ఆర్గ నైజింగ్, సెక్రెటరీ. రోషన్ జిమీర్. లయన్స్. క్లబ్. డైరెక్టర్స్. ఆరంపి డాక్టర్ గంగశేఖర్ ,ప్రసాద్ , ఆర్గనైజింగ్. మేనేజర్. శివప్రకాష్. మరియు లక్ష్మి హాస్పిటల్ సిబంది మరియు బెంగళూర్ శంకర్.కంటి, ఆసుత్రి సిబంది పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే నూతన విగ్రఆవిష్కరణ

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మినిస్టర్ నారాయణ**

**నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16 ( డోన్ )

జిల్లాలోని వైవిఆర్ స్కూల్ నందు ఆదివారం రోజున నెల్లూరు జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, కార్యదర్శి తులసి రామ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మినిస్టర్ నారాయణ,జాతీయ బీసీ సంక్షేమం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్, పాల్గొనడం జరిగింది. అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆదిశేషులు, రాష్ట్ర నాయకులు రాజు, నెల్లూరు జిల్లా



నాయకులు మరియు కూటమి నాయకులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా, కేంద్ర ప్రభుత్వ స్థాయి లో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, బీసీలకు అన్ని కులాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయపరంగా ఎదగడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా గవర్నర్ బండారు దత్తాత్రేయకి, మినిస్టర్ నారాయణ కి తమ డిమాండ్లను వివరించడం జరిగింది. గవర్నర్ మరియు మినిస్టర్ బీసీల సమస్యలన్నీ ప్రధానమంత్రి కి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి వివరించి మీ సమస్యలను పరిస్కరిస్తామని తెలపడం జరిగింది. అలాగే త్వరలోనే ప్రతి జిల్లాలో బీసీ భవననిర్మాణాలు చేపడుతామణి హామీ ఇవ్వడం జరిగింది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.16) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుర్వి తులసి - వేణు గౌడ్ దంపతుల కుమార్తె మహాలక్ష్మి (ఐశ్వర్య) - మహేష్ గౌడ్ ల వివాహం శామీర్ పేట్ తూంకుంట సప్త కన్వెన్షన్ లో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,ఎలిమినేటి కృష్ణారెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,భాషబోయిన పెంటయ్య, ఈసారపు అచ్చయ్య గౌడ్,పంజాల పెంటయ్య గౌడ్,పంజాల ఆంజనేయులు గౌడ్,చినగల ఇస్తారి, మహేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.16) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో విలీనం అయిన మాదారం గ్రామంలో ఎంపిఎల్ సీజన్ -6 ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా క్రీడా కారులకు శుభాకాంక్షలు తెలుపుతూ 6వ సీజన్ కి ఆహ్వానం అంధిచినందుకు గాను ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అనంతరం క్రీడా రంగలో మాదారం గ్రామ యువకులు ఉన్నత శిఖరాలు చేయాలనీ కోరుతూ మరోసారి ఎంపిఎల్ సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదారం మాజీ సర్పంచ్ యాదగిరి,మాజీ కౌన్సిలర్ కడుపోలా మల్లేష్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,నాయకులు శివాజీ యాదవ్,లాలయ్య,రవి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె కట్టమైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కావడిగుండ్ల గ్రామంలో షేక్ జలాలుద్దీన్ - బీప్జాన్ దంపతుల కుమారుడి పంచకట్టు వేడుక కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను దీవించారు అనంతరం నారాయణపురం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న కట్టమైసమ్మ అమ్మవారి జాతర ఆఖరి రోజు సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. అదే గ్రామంలో జ్ఞానాల వెంకటేశ్వరరావు మనవడు మనవరాలి నూతన వస్త్రాలంకరణ వేడుక జరగగా అందుబాటులో లేకపోవడం వల్ల వారి కుటుంబాన్ని సందర్శించి చిన్నారులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు



## మనం నాటిన విత్తనం.. నేడు మర్రి చెట్టుగా మారుతోంది: ప్రధాని మోదీ

ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'భారత్ టెక్స్ 2025' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా మనం ఉన్నామని తెలిపారు. మన వస్త్ర ఎగుమతులు రూ.3 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇప్పుడు లక్ష్యం 2030 నాటికి దీనిని రూ. 9 లక్షల కోట్లకు తీసుకెళ్లడమేనని స్పష్టం చేశారు.

భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యమన్నారు. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందన్న ప్రధాని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని అన్నారుభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం(ఫిబ్రవరి) న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్ 2025 కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ మండపంలో మనం నాటిన విత్తనం ఇప్పుడు మర్రి చెట్టుగా మారే మార్గంలో ఉందని అన్నారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్టైల్ ఈవెంట్గా మారిందన్నారు. టెక్స్టైల్ పరిశ్రమ నాయకులు భాగస్వామ్యం చేసుకోవడానికి, సహకరించుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తికి స్థానికం నుండి ప్రపంచానికి వెళ్ళే అవకాశం లభిస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.



# బజాజ్ ఆటో నుంచి త్వరలోనే ఈ-రిక్షా

బజాజ్ ఆటో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికి (మార్చి) ఈ-రిక్షా విభాగంలోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఇప్పటి వరకు అసంఘటితంగా ఉన్న ఈ విభాగంలో గణనీయమైన వాటాపై దృష్టి సారించింది. ప్రస్తుత త్రైమాసికం చివరికి అనుమతులు రావచ్చని, నెల వారీ రూ.45,000 యూనిట్ల విక్రయ అంచనాతో ఉన్నట్టు బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ రాకేశ్ శర్మ తెలిపారు. "ఆధునిక 'ఈ%-%రిక్'ను ఈ ఆర్థిక సంవత్సరం చివరి నా టికి ఆవిష్కరించే ఉద్దేశ్యంతో ఉన్నాం. ఈ విభాగంలో ఇది కొత్త ప్రమాణాలను నిర్దేశి స్తుంది. అటు యజమానులు, ఇటు ప్రయాణికులకు సంతోషాన్నిచ్చే విధంగా ఉత్పత్తి ఉం టుంది" అని రాకేశ్ శర్మ వివరించారు. ఆటో విభాగం స్థాయిలోనే ఈ%-%రిక్ విభాగం కూడాఉంటుందని చెప్పారు. కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ చేతక్ గురించి మాట్లాడుతూ.. బజాజ్ ఆటో కొత్తగా ప్రవేశపెట్టిన అధిక రేంజ్, అధునాతన డిస్ప్లేలు, వేగవంతమైన ఛార్జింగ్, అత్యుత్తమ బూట్ స్పేస్ అందించే బజాజ్ చేతక్ 35 సిరీస్ ద్వారా ఎలక్ట్రిక్ టూ వీలర్ సెగ్మెంట్‌లో మార్కెట్ వాటాను పెంచుకోవాలనుకుంటున్నట్లు రాకేశ్ శర్మ పేర్కొన్నారు. "ఇప్పటికే ప్రవేశపెట్టిన రెండు వేరియంట్‌లు ఈ ఈవీ విభాగంలో అధిక మార్కెట్ వాటా కోసం బలమైన పాత్ర పోషిస్తున్నాయి. కొత్త సిరీస్ కూడా దిగువ శ్రేణిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది" అని రాకేశ్ శర్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేట్ల కోతతో తక్షణ, దీర్ఘకాలిక ప్రభావాలు

ఆర్థిక పరిస్థితులను సులభతరం చేయడానికి, ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల కీలక వడ్డీరేట్ల తగ్గింపు నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం రెపో రేటుతో అనుసంధానమయ్యే రుణగ్రహీతలకు తక్షణ ఉపశమనం కలిగించినప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థపై, ముఖ్యంగా మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (%వీజూ=%), డిపాజిట్లతో ముడిపడి ఉన్న రుణాలపై విస్తృత ప్రభావాలు చూపడానికి కొంత సమయం పడుతుందని నిపుణులు భావిస్తున్నారు.



### రెపో లింక్డ్ రుణగ్రహీతలకు తక్షణ ప్రయోజనాలు

ఆర్‌బీఐ రేట్ల తగ్గింపు వల్ల రెపో రేటుతో ముడిపడి ఉన్న రుణాలతో రుణగ్రహీతలకు తక్షణ ప్రయోజనం చేకూరుతుంది. వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి తీసుకునే రుణాలపై విధించే వడ్డీని రెపో రేటు అంటారు. రెపో రేటును తగ్గించడం వల్ల ఈ రుణగ్రహీతలకు వడ్డీ రేట్లు తగ్గుతాయి. ఎందుకంటే బ్యాంకులు ఆ ప్రయోజనాన్ని వెంటనే లబ్ధిదారులకు బదిలీ చేస్తాయి. ఇది చాలా మంది రుణగ్రహీతలకు సమాన నెలవారీ వాయిదాలను (%జువీ×%) తగ్గించడానికి దారితీస్తుంది.

### ఎంసీఎల్ఆర్ రుణాలపై ప్రభావం ఆలస్యం

ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో ఎంసీఎల్‌ఆర్‌తో ముడిపడి ఉన్న రుణాలపై ప్రభావం వెంటనే కనిపించదు. ఎంసీఎల్‌ఆర్ అనేది గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, ఇతర రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయించడానికి బ్యాంకులు ఉపయోగించే బెంచ్‌మార్క్ వడ్డీ రేటు. రెపో రేటు మాదిరిగా కాకుండా బ్యాంకులకు నిధుల వ్యయం, నిర్వహణ ఖర్చులు.. వంటి వాటిపై ఆధారపడి ఎంసీఎల్‌ఆర్‌లో మార్పులు ఉంటాయి. రేట్ల కోత ప్రభావం ఎంసీఎల్‌ఆర్‌లో పూర్తిగా ప్రతిబింబించడానికి కనీసం రెండు త్రైమాసికాలు పట్టవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బ్యాంకులు తమ వ్యయాలను సర్దుబాటు చేయడానికి, రేట్ల తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు బదిలీ చేయడానికి కొంత సమయం వేచిచూడాల్సి ఉంటుంది. ఫలితంగా ఎంసీఎల్‌ఆర్ లింక్డ్ లోన్లు తీసుకున్నవారు తమ ఈఎంఐలు తగ్గాలంటే మరికొంత కాలం ఆగాలి.

### డిపాజిట్లకు సవాల్..

వడ్డీరేట్ల తగ్గింపు డిపాజిట్ల పరంగా బ్యాంకులకు సవాలుగా మారుతుంది. రుణ రేట్లు తగ్గుతాయని భావిస్తున్నప్పటికీ డిపాజిట్లపై అందించే వడ్డీ రేట్లను కూడా బ్యాంకులు నిర్వహించాల్సి ఉంటుంది. డిపాజిట్ రేట్లను వెంటనే తగ్గించడం వల్ల బ్యాంకులు డిపాజిటర్లను ఆకర్షించడం, వారిని నిలుపుకోవడం కష్టతరం అవుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వినియోగదారులు తమ పొదుపుపై మంచి రాబడిని కోరుకునే ఇతర మార్గాలను ఎంచుకుంటారని విశ్లేషిస్తున్నారు.

# దిరియాపై దేశీ దిగ్గజాల కన్ను

## సౌదీ అరేబియా గిగా ప్రాజెక్ట్

## 63 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## టాటా, ఒబెరాయ్ గ్రూప్ ఆసక్తి




న్యూఢిల్లీ/దావోస్: సౌదీ అరేబియాలో దిరియా పేరుతో తలపెట్టిన అతిభారీ(గిగా) టూరిజం ప్రాజెక్టుపై దేశీ కార్పొరేట్ దిగ్గజ గ్రూప్‌లు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. 63 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రూపొందనున్న ఈ ప్రాజెక్టులో దేశీ దిగ్గజాలు టాటా గ్రూప్, ఒబెరాయ్ గ్రూప్ తదితరాలు ఇన్వెస్ట్ చేయనున్నట్లు దిరియా సీఈవో జెర్రీ ఇన్‌జెరిల్లో పేర్కొన్నారు. సిటీ ఆఫ్ ఎర్త్‌గా పేర్కొంటున్న ఈ ప్రాజెక్టును సౌదీ అరేబియా రాజధాని రియాద్ చివర్లో నెలకొల్పుతున్నారు. లక్ష మంది ప్రజలకు గృహాలు, మరో లక్ష మందికి కార్యాలయ ప్రాంతాలతో ప్రాజెక్టు రూపొందనుంది. ఈ కొత్త నగరం 40 విలాసవంత హోటళ్లు, 1,000కుపైగా షాపులు, 150 రెస్టారెంట్లు, 20,000 సీట్ల సామర్థ్యంగల మల్టీపర్పస్ ఈవెంట్లకు వీలయ్యే ఒపేరా హౌస్‌సహా గోల్ఫ్ కోర్స్, కేఫ్‌లు, యూనివర్సిటీలు, కల్చరల్ అసెట్స్, మ్యూజియంలు తదితరాలతో ఏర్పాటుకానుంది.

# తగ్గిన బంగారం అక్రమ రవాణా



న్యూఢిల్లీ: బంగారం అక్రమ రవాణాకు దిగుమతి సుంకం తగ్గింపు కొంత చెక్ పెట్టింది. గతేడాది జూలైలో బంగారంపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి కేంద్రం తగ్గించడం గమనార్హం. అనంతరం అక్రమ రవాణా (స్మగ్లింగ్/దొంగ రవాణా) గణనీయంగా తగ్గినట్టు పరోక్ష పన్నుల కేంద్ర మండలి (సీబీఐసీ) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ మధ్య దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో 847 కిలోల బంగారాన్ని (రూ.544 కోట్లు) డీఆర్‌ఐ అధికారులు జప్తు చేసినట్టు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణికులు, సరిహద్దులు, దేశంలోకి వచ్చే కార్గోల వద్ద అధికారుల నిఘా పెరిగినట్టు సంజయ్ కుమార్ చెప్పారు. కస్టమ్స్ డ్యూటీ ఎగ్గొట్టేందుకు సరిహద్దుల ద్వారా వస్తు అక్రమ రవాణా జరుగుతుండడం తెలిసిందే. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో డీఆర్‌ఐ అధికారులు ఈశాన్య సరిహద్దుల వద్ద 1,319 కిలోల బంగారం అక్రమ రవాణాన్ని అడ్డుకుని, ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద ఎక్కువ మొత్తం పట్టుబడింది. కస్టమ్స్ విభాగం సహా సీబీఐసీ కలసి గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద జప్తు చేసిన బంగారం 4,870 కిలోలుగా ఉంది. దిగుమతి సుంకం తగ్గింపుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ బంగారం ఆభరణ వర్తకుల (జ్యుయలర్లు) ఆదాయం 22%-%25 శాతం పెరుగుతుందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేయడం గమనార్హం.

# ఆవిష్కరణలతోనే ఫార్మాకు భవిష్యత్: కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్



న్యూఢిల్లీ: ఆవిష్కరణలతోనే భారత ఫార్మా పరిశ్రమ రాణించగలదని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆవిష్కరణలు లేకపోతే ఈ పరిశ్రమే మనుగడ సాగించలేదని హెచ్చరించారు. ఫార్మా రంగం పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కోసం ఎప్పుడూ ప్రభుత్వంపైనే ఆధారపడడం పట్ల ఆందోళన వ్యక్తం చేవారు. "దురదృష్టవశాత్తూ మన దేశంలో ప్రతి దాని కోసం ప్రభుత్వం వైపు చూసే బలహీన మనస్తత్వ ధోరణి నెలకొంది. ప్రభుత్వం పన్ను రాయితీలు కల్పించినప్పుడే పరిశోధన నిర్వహిద్దామని అనుకుంటారు. విజయానికి ఆవిష్కరణలే ఆధారమైన పరిశ్రమ ఇది. ఎవరైతే ఆవిష్కరణకు దూరంగా ఉంటారో వారి కథ ముగిసినట్టే"అని ముంబైలో ఫార్మా కంపెనీలు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మంత్రి వ్యాఖ్యానించారు. మారుతున్న జీవనశైలి తీరులు, సమాజం, రోగుల డిమాండ్లు, అవసరాలకు అనుగుణంగా పరిశ్రమ కూడా మారాలని సూచించారు. ప్రాజెక్టులతో ఫార్మా పరిశ్రమ ముందుకు వచ్చి.. ప్రభుత్వం, విద్యా సంస్థల సహకారంతో పరిశోధనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇక్కడ ఆవిష్కరణలతో పేటెంట్లు సంపాదించుకుని, ఇక్కడి నుంచి ఎగుమతులు చేయాలని పిలుపునిచ్చారు. 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్' (ఏఎన్ఆర్ఎఫ్) కింద 2023%-%28 కాలానికి కేంద్రం రూ.50,000 కోట్ల నిధిని ప్రకటించడం గమనార్హం. దీని కింద పరిశోధన, ఆవిష్కరణలకు చేయూతనివ్వనుంది. స్విట్జర్లాండ్, యూఎస్, జపాన్ దేశాల్లో తలసరి ఆదాయం చాలా పెద్ద మొత్తంలో ఉందని, ఇందుకు అక్కడి కంపెనీల ఆవిష్కరణలే కారణమని మంత్రి గోయల్ చెప్పారు. "నాణ్యత, ఆవిష్కరణ అన్న రెండు అంశాలపై మీ మనుగడ ఆధారపడి ఉంది"అని పేర్కొన్నారు. ప్రజావేగులుగా మారి తప్పుడు విధానాలకు పాల్పడుతున్న, నకిలీ మందులు తయారు చేస్తున్న కంపెనీల గుట్టు బయటపెట్టాలని పులుపునిచ్చారు. పెద్ద కంపెనీలు చిన్న కంపెనీలను దత్తత తీసుకుని, ఉత్తమ తయారీ విధానాలను అనుసరించడం ద్వారా అవి వృద్ధి చెందేందుకు సహకారం అందించాలని కోరారు.



# ఈ స్కూటర్‌ను 18 లక్షల మంది కొనేశారు

టీవీఎస్ ఎన్‌టార్క్ 125 అమ్మకాల్లో అరుదైన మైలురాయిని చేరుకుంది. 2024 డిసెంబర్ చివరి నాటికి కంపెనీ 18,88,715 యూనిట్లను విక్రయించింది. దీంతో హోండా యాక్టివా, టీవీఎస్ జుపిటర్, సుజుకి యాక్సెస్ తరువాత.. ఎన్‌టార్క్ 125 అత్యధికంగా అమ్ముడైన నాల్గవ స్కూటర్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది. టీవీఎస్ మోటార్ 2018 ప్రారంభంలో ఎన్‌టార్క్‌ను ప్రవేశపెట్టింది. ఆ సమయంలో భారతదేశంలో 125సీసీ స్కూటర్లకు మంచి డిమాండ్ ఉండేది. అప్పటి నుంచి కంపెనీ దీనిని అప్డేట్ చేస్తూ.. కొత్త వేరియంట్‌లను ప్రవేశపెడుతూనే ఉంది. కంపెనీ అమ్మకాలు పెరగడానికి కూడా ఈ స్కూటర్ దోహదపడింది.

# ఫ్లిప్‌కార్ట్ ఫౌండర్

# కొత్త బిజినెస్.. సీఈవో కోసం అన్వేషణ!

ఈ-కామర్స్ వ్యాపారంలో అగ్రగామిగా దూసుకెళ్తోంది ఫ్లిప్‌కార్ట్. దాన్ని స్థాపించి విజయవంతంగా తీర్చిదిద్దిన బిన్నీ బన్సాల్ తాజాగా మరో ఈ-కామర్స్ బిజినెస్‌ను ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ ఇటీవలే ఫ్లిప్‌కార్ట్‌లో తన మిగిలిన వాటాను కూడా విక్రయించిన సంగతి తెలిసిందే. ఫ్లిప్‌కార్ట్ పూర్తిగా వాల్‌మార్ట్ యాజమాన్యంలోకి వెళ్లిపోయిన నేపథ్యంలో బిన్నీ బన్సాల్ ఈ-కామర్స్ మార్కెట్లో మరో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. భారతీయ, అంతర్జాతీయ ఈ-కామర్స్ సంస్థలకు డిజైన్, మర్చండైజ్, లేబర్ వంటి సహాయపడే వ్యాపారాన్ని స్థాపించాలని బన్సాల్ చూస్తున్నారు. ఇది స్టార్టప్ నాలెడ్జ్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ కంపెనీగా పని చేస్తుంది. వాణిజ్య సంస్థలకు బ్యాకెండ్ కార్యకలాపాలతో సహాయం చేస్తుంది.

### సీఈవో కోసం అన్వేషణ

సమాచార వర్గాల ప్రకారం, బిన్నీ బన్సాల్ తన కొత్త వ్యాపారంలో కేవలం తన సొంత డబ్బును మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. అయితే కంపెనీ రోజువారీ కార్యకలాపాలలో ఆయన నేరుగా పాల్గొనరు. వ్యాపారాన్ని పర్యవేక్షించడానికి సీఈవో కోసం అన్వేషిస్తున్నారు. వాల్‌మార్ట్ 2018లో 16 బిలియన్ డాలర్లకు ఫ్లిప్‌కార్ట్‌ను కొనుగోలు చేసింది. దీంతో ఫ్లిప్‌కార్ట్‌కు బిన్నీ బన్సాల్ దూరమయ్యారు. విక్రయ ఒప్పందంలో భాగమైన ఐదేళ్ల నాన్-కాంపిటేట్ నిబంధన గడువు ఈ సంవత్సరం ముగిసింది. ఫ్లిప్‌కార్ట్‌ను వీడిన తర్వాత బిన్నీ బన్సాల్ ఏంజెల్ ఇన్వెస్టర్‌గా చురుగ్గా ఉంటూ బహుళ వ్యాపారాలకు మద్దతు ఇస్తున్నారు. బన్సాల్ కొత్త వ్యాపారం స్వీయ-నిధులతో ఉంటుందని, బయటి నుంచి నిధులను స్వీకరించదని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా ఉన్న ఈ-కామర్స్ సంస్థలకు కీలకమైన సహాయాన్ని అందించే గ్లోబల్ కంపెనీగా తన కొత్త సంస్థను బిన్నీ బన్సాల్ తీర్చిదిద్దనున్నారు.

# టమాటా ధరలు మరింత

# తగ్గించిన కేంద్రం - మరింత చౌకగా..

గత కొన్ని రోజులకు ముందు టమాట ధరలు ఆకాశాన్నంటిన సంగతి తెలిసిందే. క్రమంగా ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ కేజీ రూ. 100 కంటే ఎక్కువ వద్ద లభిస్తున్నాయి. ఈ సమయంలో కేంద్రం టమాటాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. దీని గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. నివేదికల ప్రకారం.. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అండ్ నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 2023 ఆగస్టు 20 నుండి కిలో రూ. 40 రిటైల్ ధరకు టమోటాలు విక్రయించనున్నట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదల సమయంలో కూడా కేంద్రం తక్కువ ధరలకే ప్రజలకు టమాటాలు అందించిన సందర్భాలు గతంలో కూడా చాలానే వెలుగులోకి వచ్చాయి. ఆగస్ట్ 15న ప్రభుత్వం టమాటా ధరలను రూ.50కి తగ్గించింది, తాజాగా ఈ ధరలను మరింత తగ్గిస్తూ ప్రకటించింది. ఇప్పటి వరకు కూడా కేంద్రం ఏకంగా 15 లక్షల కేజీల టమాటాలు విక్రయించినట్లు తెలుస్తోంది. విక్రయాలు ఢిల్లీలో మాత్రమే కాకుండా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, వారణాసి, బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మొదలైన రాష్ట్రాల్లో కూడా జరిగినట్లు సమాచారం. కేవలం గత 15 రోజుల్లో ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకంగా 560 టన్నుల టమోటాలను విక్రయించింది.

# 'ఎక్స్'లో మార్పులు.. యూజర్లకు భారీ షాక్!



ట్విటర్ (ఎక్స్) అధినేత ఎలాన్ మస్క్ యూజర్లకు షాకిచ్చారు. ఎక్స్ ప్లాట్ ఫామ్ నుంచి అకౌంట్లను బ్లాక్ చేసే 'బ్లాక్' ఆప్షన్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. 'టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ' ఎక్స్ అకౌంట్ యూజర్ 'బ్లాక్ అండ్ మ్యూట్' ఈ రెండింటిలో మీరు దేనికి ప్రాధాన్యత ఇస్తారంటూ ప్రశ్నించిన సందర్భంగా ఎలాన్ మస్క్ పైవిధంగా స్పందించారు. బ్లాక్ ఆప్షన్ డిలీట్ చేస్తున్నట్లు తెలిపిన మస్క్.. యూజర్లు ఇతర అకౌంట్ల నుంచి ఏదైనా సమస్యలు తలెత్తితే మ్యూట్ అనే ఆప్షన్‌ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఇక తాము డిలీట్ చేసిన బ్లాక్ అనే ఫీచర్ వల్ల పెద్ద ఉపయోగం లేదనే అభిప్రాయాన్ని మస్క్ వ్యక్తం చేశారు. కానీ, ఎవరైతే మన అకౌంట్‌లను మ్యూట్ చేశారో వాళ్లు వారి ఎక్స్ అకౌంట్‌లో ఏ పోస్ట్‌లు పెడుతున్నారో, ఎన్ని కామెంట్స్, ట్వీట్‌లు, రీట్వీట్‌లు ఎవరు చేస్తున్నారో తెలుసుకోవచ్చు. డైరెక్ట్‌గా మెసేజ్ చేయొచ్చు. ఇలా డైరెక్ట్ మెసేజ్‌లు చేస్తే వాటిని బ్లాక్ చేసుకోవచ్చు. ఆ పోస్ట్‌లను తన స్నేహితులకు పంపుకోవచ్చు. డైరెక్ట్‌గా మెసేజ్ కూడా చేసే అవకాశం ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. మరోవైపు, సోషల్ మీడియాలో బ్లాక్ అనే ఆప్షన్ యూజర్ల భద్రత విషయంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ఇప్పుడీ ఈ ఫీచర్‌ను తొలగించడంపై నెటిజన్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మస్క్ తీసుకున్న నిర్ణయం కారణంగా ఆన్‌లైన్‌లో వేధింపులు ఎక్కువయ్యే అవకాశం ఉందని ఎక్స్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

## జగపతిబాబు ఆ సినిమాకు రెమ్యునేషన్ తీసుకోలేదు



**టా**లీవుడ్ సీనియర్ నటుడు జగపతిబాబుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. తన నిర్మాణంలో వచ్చిన ఒక సినిమాకు అసలు డబ్బులు తీసుకోకుండా నటించినట్లు తెలిపాడు. ప్రకాశ్‌రాజ్, త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆకాశమంతా. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై దిల్ రాజు నిర్మించగా.. రాధ మోహన్ దర్శకత్వం వహించాడు. తండ్రికూతుళ్ల సెంటిమెంట్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం 2008లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దిల్ రాజు ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. ఈ సినిమాకు జగపతిబాబు రెమ్యూనరేషన్ తీసుకోలేదని వెల్లడించాడు. ఈ మూవీ టైంలో ఒక పాత్ర ఉంది చేస్తారా అని జగపతిబాబును సంప్రదించాం.. అయితే ఈ పాత్ర నచ్చడంతో మూవీ ఒకే చెప్పాడు. అనంతరం రెమ్యూనరేషన్ టాపిక్ వస్తే.. ఫ్రీగా చేస్తాను అన్నాడు. దీంతో మేం అందరం షాక్ అయ్యాం. అయితే జగపతిబాబు మాట్లాడుతూ.. నాకు వేతనం వద్దు రాజు.. మంచి చిత్రంలో భాగం అవుతున్న అది చాలు అన్నాడు. దీంతో నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి అంటూ రాజు చెప్పుకోచ్చాడు.



## పోస్టర్ ఎడిట్‌పై మృణాల్ ఠాకూర్ మండిపాటు

'ది ఫ్యామిలీ స్టార్' సినిమా పోస్టర్‌ను ఎడిట్ చేసిన ఓ నెటిజన్‌పై హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మండిపడ్డారు. అతను చేసిన పని ఏమాత్రం నచ్చలేదన్నారు. ఇంతకీ నెటిజన్ ఏం చేశాడంటే.. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సాఖిన్ అనే వ్యక్తి ఇన్‌స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేశాడు. గత ఏడాది దీపావళికి సంబంధించిన 'ది ఫ్యామిలీ స్టార్' పోస్టర్‌ను అతడు ఎడిట్ చేశాడు. విజయ్ దేవరకొండ స్థానంలో తన ఫొటోని పెట్టి.. మృణాల్‌తో కలిసి టపాసులు కాలుస్తున్నట్లు క్రియేట్ చేశాడు. "దీపావళి ఫొటో ఎడిటింగ్.. బాలీవుడ్ నటి ఫొటోషూట్" అని పేర్కొన్నాడు. ఇది కాస్త మృణాల్ కంట పడింది. దీనిని చూసి ఆమె అసహనానికి గురయ్యారు. వెంటనే ఆ పోస్ట్‌కు రిప్లై ఇచ్చారు. "బ్రదర్.. మీకు మీరే ఎందుకు తప్పుడు భరోసా ఇచ్చుకుంటున్నారు? మీరు చేసిన పని బాగుందనుకుంటున్నారా? ఇది ఏమాత్రం బాలేదు" అని తెలిపారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ అతడు చేసిన పనిని తప్పుబడుతున్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రం ' ది ఫ్యామిలీ స్టార్'. పరశురామ్ దర్శకత్వం వహించారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య ఈ ఏడాది ఏప్రిల్ 5న ఈ సినిమా విడుదలైంది. అయితే ఆశించిన ఫలితం అందుకోలేకపోయింది. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ బాలీవుడ్‌లో వరుస చిత్రాలు చేస్తున్నారు. 'పూజా మేరీ జాన్', 'హై జవానీ తో ఇష్క్ హెూనా హై', 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'తుమ్ హీ హెూ' వంటి చిత్రాల్లో ఆమె నటిస్తున్నారు.



## రాక్షసుడిలా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. రాజా సాబ్, స్పిరిట్, హను రాఘవపూడి సినిమా, సలార్ 2, కల్కి 2 ఇలా ఐదు సినిమాల భారీ లైనప్ తో ప్రభాస్ 2026 చివరి వరకు ఎవరికీ కొత్తగా చిక్కేలా కనిపించడం లేదు. మరోవైపు చిన్న సినిమాతో పాన్ ఇండియా వైడ్‌గా సూపర్ సక్సెస్ సాధించిన ఓ డైరెక్టర్ ఇప్పుడు ఆ సినిమాకి సీక్వెల్ సిద్ధం చేసుకుంటున్నాడు. ఆ తర్వాత ఈ డైరెక్టర్ ప్రభాస్‌ని ఒక నెగిటివ్ షేడ్‌లో చుపించాలనుకుంటున్నాడట. ఇంతకీ ఆ డైరెక్టర్ ఎవరంటే.. 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా సక్సెస్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ. ప్రస్తుతం 'జై హనుమాన్' తో పాటు 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో పలు సినిమాలు చేస్తున్నాడు. గతంలో ప్రశాంత్ వర్మ 'బ్రహ్మ రాక్షస' పేరుతో ఒక స్క్రిప్ట్ రాసుకొని ఒక బాలీవుడ్ హీరోకి నేరేట్ చేశాడు. కానీ.. ఆ సినిమా ఆరంభంలోనే ఆగిపోయింది. ఇదే స్క్రిప్ట్ తో ప్రశాంత్.. ప్రభాస్ ని కాంటాక్ట్ అయినట్లు సమాచారం. దీనికి ప్రభాస్ కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అన్ని సవ్యంగా జరిగితే 2027లో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యే ఛాన్స్ ఉంది. ఇక ట్రూ పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ 'హనుమాన్' తర్వాత మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ 'జై హనుమాన్' కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌తో చేతులు కలిపారు. ఈ ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్‌లో నేషనల్ అవార్డ్ విన్నర్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ పోషించనున్నారు. ఈ కొలాబరేషన్‌లో 'జై హనుమాన్' స్వరూపమే మారిపోయింది. ఇక 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి ఈ సినిమాలో హనుమంతుడిగా చేస్తున్నట్లుగా ఇప్పటికే వార్తలు లీకయ్యాయి. మేకర్స్ దీవాలి స్పెషల్‌గా హనుమంతుడి పాత్రతో కూడిన ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. హనుమంతుడిగా మొదటి నుండి వినిపిస్తున్న రిషబ్ శెట్టినే ఫైనల్ చేశారు. 'కాంతార' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపుని, నేషనల్ అవార్డుని సొంతం చేసుకున్న రిషబ్ శెట్టి రాకతో ఈ సినిమాపై అంచనాలు డబుల్ కాదు త్రిబుల్ అయ్యాయని చెప్పొచ్చు.

## తండేల్‌పై నో క్లారిటీ



అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా డైరెక్టర్ చందు మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్'. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఈ సినిమా రిలీజ్ హాట్ టాపిక్ గా మారింది. క్రిస్మస్ లేదా సంక్రాంతి బరిలో దిగుతుంది అనుకున్న ఈ సినిమా రిలీజ్‌పై మేకర్స్ క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు. హీరో నాగ చైతన్య, డైరెక్టర్ చందు మొండేటి వేరువేరు వేడుకలో భిన్నమైన కామెంట్స్ చేయడంతో రిలీజ్‌పై మరింత సస్పెన్స్ ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒక ప్రెస్ మీట్ నిర్వహించి సినిమా రిలీజ్ పై క్లారిటీ ఇద్దాం అనుకున్నారు మేకర్స్. అయితే ఇప్పుడు ఆ ప్రెస్‌మీట్ డేట్ కూడా ఆలస్యం కానున్నట్లు తెలుస్తుంది. ఇంతకీ తండేల్ విషయంలో జరిగిందేంటంటే..

అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మిస్తున్న ఈ సినిమా క్రిస్మస్ లేదా సంక్రాంతి సందర్భంగా రిలీజ్ కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు మేకర్స్ దీనిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఇటీవల జరిగిన 'క' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగ చైతన్య మాట్లాడుతూ.. రిలీజ్ విషయాన్నీ నిర్మాతలపైకి తోసేశాడు. ఇక రీసెంట్‌గా జరిగిన ఈవెంట్‌లో డైరెక్టర్ చందు మొండేటి మాట్లాడుతూ.. ఈ మూవీ జనవరికి సిద్ధమవుతుంది. కానీ.. సంక్రాంతి బరిలో ఉన్న వెంకటేష్ సినిమాతో పోటీ ఎందుకని చైతూ డ్రాప్ అయినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏర్పడిన కన్ఫ్యూజన్ క్లియర్ చేసేందుకు నవంబర్ 2న ప్రెస్ మీట్ నిర్వహిస్తామని మేకర్స్ తెలిపారు. అయితే ఈ ప్రెస్ మీట్ కూడా మరో రెండు రోజులు వాయిదా పడినట్లు సమాచారం. దీంతో తండేల్ రిలీజ్ విషయంలో ఎం జరుగుతుందని అక్కినేని అభిమానులు కంగారు పడుతున్నారు.

మరోవైపు.. నాగ చైతన్య, శోభిత ధూళిపాళ్ల పెళ్లి తర్వాత ఈ సినిమా రిలీజ్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయంటూ టాక్ వినిపిస్తుంది. ఆగష్టులో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట పెళ్లి పనులు షురూ అయ్యాయి. డిసెంబర్ ప్రథమార్ధంలో పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. నాగ చైతన్య తన 'కస్టడీ' సినిమాతో ప్రేక్షకులని ఆకట్టుకోలేకపోయాడు. గతంలో ఆయన చేసిన సినిమాలతో పర్వాలేదనిపించిన.. ఒక స్ట్రాంగ్ మూవీతో టాలీవుడ్‌లో స్టార్ ఇంప్యాక్ట్ చూపించాలని ఎన్నో రోజుల నుండి ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే కార్తికేయ -2 సినిమాతో నేషనల్ వైడ్ ఆడియెన్స్‌ని కట్టిపడేసిన డైరెక్టర్ చందు మొండేటితో ఈ సినిమా ప్లాన్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మచ్చిలేశం గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు.

## ఆ బెదిరింపులు నిజమే..!



**అం**డర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంని ఉద్దేశించి బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్ మాజీ ప్రేయసి సోమీ అలీమాట్లాడారు. అండర్‌వరల్డ్ నుంచి సల్మాన్‌కు గతంలో బెదిరింపులు వచ్చాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. "నేను బాలీవుడ్‌లో వర్క్ చేసిన సమయంలో దావుద్ ఇబ్రహీం, చోటా షకీల్ గురించి చాలామంది నటీనటులు మాట్లాడుకోవడం విన్నాను. వీరిలో ఎవరూ ప్రత్యక్షంగా మాట్లాడుకునేవారు కాదు. 'అండర్ వరల్డ్' అని కోడ్ లాంగ్వేజ్‌లో మాట్లాడుకునేవారు. సల్మాన్‌తో కలిసి గ్యాలెక్సీ నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఓసారి అండర్‌వరల్డ్ నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. ఫోన్ ఎవరు చేశారో తెలియదు కానీ.. అతడు మాత్రం బెదిరింపులకు పాల్పడ్డాడు. 'సల్మాన్‌కు చెప్పు.. ఆయన ప్రియురాలిని మేము కిడ్నాప్ చేయనున్నామని" అన్నారు. అతడి మాటలతో నాకెంతో భయం కలిగింది. వెంటనే ఆ విషయాన్ని సల్మాన్‌కు చెప్పాను. ఆయన కూడా కంగారుపడ్డారు. పరిస్థితులు చక్కబడేలా చేశారు. ఆ ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తెలుసుకుందామని ఎన్నోసార్లు ప్రయత్నించా. సల్మాన్‌నూ అడిగా. 'ఈ విషయాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది' అని ఆయన చెప్పారు" అని సోమీ అలీ తెలిపారు. సోమీ అలీ బాలీవుడ్‌లో 'ఆందోళన్', 'మాఫియా' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. సల్మాన్‌ఖాన్ – సోమీ అలీ ప్రధాన పాత్రల్లో గతంలో ఓ చిత్రాన్ని ప్రకటించారు. చిత్రీకరణ దశలో ఉండగానే ఈ సినిమా ఆగిపోయింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సోమీ – సల్మాన్ ప్రేమలో పడినట్లు అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై ఓ సందర్భంలో సోమీ స్పందిస్తూ 'సల్మాన్ అంటే నాకెంతో ఇష్టం. సల్మాన్‌కు నా ప్రేమను తెలియజేశా' అని చెప్పారు. కారణాలు తెలీదు కానీ వీరిద్దరూ కొన్నాళ్లకు దూరమయ్యారు.